విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 19, డిసెంబర్ 2023

అగ్రిగోల్డ్ బాధితులకు సీఎం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

న్యాయం జరిగేంతవరకు సీపీఐ అండ

విశాలాంధ్ర - నంద్యాల : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికలలో అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్ డబ్బులను ఇప్పిస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలుపరచాలని అగ్రి గోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో నూనెపల్లె బ్రిడ్జి నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని స్పందన కార్యక్రమంలో డీఆర్వో పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ జెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబాఫక్రుద్దీన్, అసోసియేషన్ కార్యదర్శి ఎస్. రూబీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న, జిల్లా సమితి సభ్యులు సామేలు, చెన్నయ్య, ఇన్సాఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు జిలానిభాష, సిపిఐ నాయకులు దానం, మౌలా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది ప్రజలు అగ్రిగోల్డ్ కంపెనీకి డిపాజిట్ రూపంలో డబ్బులు కట్టారని, కంపెనీ యాజమాన్యం ఆ డబ్బులతో భూములు, ఫ్యాక్టరీలో కొని పెట్టుకుని డిపాజిట్ దారులకు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తుండగా సిపిఐ పార్టీ వారికి అండగా నిలబడి పోరాటాలు నిర్వహిస్తున్న సందర్భంలో అప్పటి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి నేను అధికారం వచ్చిన వారం రోజుల్లోనే అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలబడి డిఫాల్ట్ చేసిన 11 83 కోట్ల రూపాయలు వడ్డీతో సహా అందరికీ పంపిణి చేసి న్యాయం చేస్తానని, మరణించిన కుటుంబానికి 10 లక్షల రూపాయలు పువ్వుల్లో పెట్టి ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను మరిచి అగ్రిగోల్డ్ బాధితులపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా అగ్రిగోల్డ్ డిపాజిట్ దారులకు డబ్బులు ఇప్పించాలని లేని పక్షంలో రాబోయే ఎన్నికలలో అగ్రిగోల్డ్ బాధితులు తమ ఓట్ల రూపంలో తగిన గుణపాఠం చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ డిపాజిట్ బాధితులు రామచంద్ర గౌడ్, అక్బర్ బాషా, రమణ, మహబూబ్ బాషా, హుస్సేన్ భాష, నారాయణ, మదిలేటి, కరీంభాష తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లను స్వాధీన పరుచుకున్న అధికారులు

చాగలమర్రి :అంగన్వాడీ తలుపులు తెరుస్తున్న అధికారిణి

ఉయ్యాలవాడ: హరివర అంగన్వాడిని తనిఖీ చేస్తున్న సీడీపీవో

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని అంగన్వాడి సెంటర్ల తాళాలను పగలగొట్టి సెంటర్లను అధికారులు స్వాధీనం పరచుకున్నారు. సోమవారం చాగలమరి మేజర్ గ్రామ పంచాయతీ ఇన్చార్జి ఈవో నాగమణి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు అంగన్వాడి కేంద్రాల వద్దకు వెళ్లి తాళాలు పగలగొట్టి స్వాధీనం చేసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రాలను స్వాధీన పరుచుకుని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సచివాలయ సిబ్బంది అంగన్వాడి కేంద్రాలు నిర్వహిస్తున్న కేంద్రాలకు చిన్నారులు రాకపోవడంతో సిబ్బంది సెంటర్లలో ఖాళీగా కూర్చోవాల్సిన పరిస్థితి నెలకొంది.

ఉయ్యాలవాడ: మండల కేంద్రమైన ఉయ్యాలవాడతో పాటు హరివరం, నర్సిపల్లె, పడిగెపాడు, ఇంజెడు, పెద్దయమ్మనూరు, కాకరవాడ, ఆర్.జంబలదిన్నె, తదితర గ్రామాల్లోని 29 అంగన్వాడీ కేంద్రాల తలుపులు ఆయా గ్రామ ఇన్చార్జి అధికారులు సోమవారం తెరిచారు. హరివరంలో అంగన్వాడీ కేంద్రాలను ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని తేజస్విని, మహిళ పోలీస్ శిరీష, విఆర్ఓ గోపాల్ నాయుడు, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ బాబు, గ్రామ సర్పంచ్ నడిపెన్నలు తలుపులు తీశారు. ఐదు రోజులుగా తమ సమస్యల పరిష్కారం పేరుతో అంగన్వాడి కార్యకర్తలు కేంద్రాలు మూసివేసి నిరసన బాట పట్టారు. దీంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. వాటిని తొలగించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు 20 గ్రామాలకు సచివాలయం ఇన్చార్జిగా నియమించారు.

అంగన్వాడీల బాధ్యతలు మేము స్వీకరించలేం - ఎస్టీయూ జిల్లా నాయకులు ఆజంబేగ్

విశాలాంధ్ర-నంద్యాల : అంగన్వాడీల బాధ్యతలను తాము స్వీకరించలేమని ఎస్టీయూ నాయకులు జిల్లా జిల్లా విద్యాశాఖ అధికారికి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా నాయకులు ఆజం బేగ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడి ఉపాధ్యాయులు, కార్యకర్తలు నాలుగు రోజులుగా వారి డిమాండ్ల సాధన కొరకు సమ్మె చేస్తున్నారని, జిల్లా కలెక్టర్ జిల్లాలోని 167 మంది ఉపాధ్యాయులను వారి సమీప ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రాలు నిర్వహించుటకు ఆదేశాలిచ్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారన్నారు. ఈవిషయమై ఎస్టీయూ జిల్లాశాఖ ఫోన్ ద్వారా సంప్రదించి అంగన్వాడి ఉద్యమానికి మేము ద్రోహం చేయలేమని, కనుక అంగన్వాడీల బాధ్యతలు స్వీకరించలేమని తెలపగా డీఈఓ స్పందిస్తూ ఆ ఉత్తర్వులు కేవలం ఐచ్ఛికమైనవని, వీలైతే మానవతా దృక్పథంతో చేయాలని అంతేకానీ తప్పనిసరి కాదని తెలిపారు. జిల్లాలోని ఉపాధ్యాయ మిత్రులు అంగన్వాడీల ఉద్యమానికి ద్రోహం చేయరాదని ఎస్టీయు నంద్యాల జిల్లా శాఖ పక్షాన విజ్ఞప్తి చేస్తూ వీలైతే అంగన్వాడీల ఉద్యమానికి ఆయా ప్రాంతాలలోని ఉపాధ్యాయులు, ఎస్టీయు నాయకులు మద్దతు తెలపాలని ఆజం బేగ్ కోరారు.

2024 ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వస్తాం

విశాలాంధ్ర-నంద్యాల: ప్రజల్లో మార్పు మొదలైందని, 2024 ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకివస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనరసింహ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇంటింటికి కాంగ్రెస్ కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డీసీసీ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇందిరమ్మ రాజ్యమే రానుందని జోశ్యం చెప్పారు. నిన్న కర్ణాటక, నేడు తెలంగాణ, రేపు ఆంధ్రప్రదేశ్ లలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుందనేదే తమనినాదమన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల మోహన్ రావు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఫరూఖ్, జిల్లా ఉపాధ్యక్షులు కరాటే బాలకృష్ణ, ట్రెజరీ ప్రసాద్, రఫీ, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన కొత్తూరు...

విశాలాంధ్ర - పాణ్యం: మార్గశిర శుద్ధషష్టి స్వామి వారి జన్మదినం కావడంతో జిల్లా నలుమూల నుండి వేలాదిగా వచ్చిన భక్తులతో కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి క్షేత్రం భక్తులతో కిక్కిరిసింది. వేకువజాముననే ఆలయ అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి,కిట్టయ్య స్వామి శ్రీ స్వామివారికి సర్ప సూక్తంతో మహా కుంభాభిషేకం,సుగంధ పరిమళ ద్రవ్యాలతో పంచామృతాభిషేకాలు, పలు విశేష పూజలు, అర్చనలు,మహా నివేదన,మహా మంగళహారతి ఇచ్చారు. 40 రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో,కఠోర దీక్షతో స్వామి వారి మాల ధరించిన సుమారు 400 మంది స్వాములు సోమవారం స్వామి సన్నిధిలో మహా మృత్యుంజయ హెూమంలో పాల్గొని మాల విరమణ చేశారు. వచ్చిన భక్తాదులకు ఆలయ ప్రధాన అర్చకులు నాగ పుల్లయ్యశర్మ, వీరయ్యశర్మ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.కార్యక్రమంలో ఈవో రామకృష్ణ,అర్చకులు శరభయ్య స్వామి, రోహిత్ స్వామి,సుబ్బయ్య స్వామి, ఆలయ సిబ్బంది నాగేశ్వరరావు, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

లోపించిన పారిశుద్ధ్యంపై చర్యలేవీ..!

విశాలాంధ్ర- నందికొట్కూరు: నియోజకవర్గ కేంద్రమైన నందికొట్కూరులో హెూటల్లు చికెన్, మటన్, స్వీట్ బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ పరిశుభ్రత లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిణామాలు పాటించకుండా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి మజీద్‌మియా, వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి, మున్సిపల్ కమిషనర్ కిషోర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక హెూటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు చికెన్ మటన్ షాపులపై ఆహార భద్రత లోపం కారణంగా ప్రజలు అనారోగ్యాల బారినబడి రోగాలపాలు అవుతున్నారన్నారు. పరిశుభ్రత లేకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిణామాలు పాటించకుండా విచ్చలవిడిగా వ్యాపారం చేసుకుంటున్నారని పట్టణంలో స్వీట్ షాపుల పేరుతో కేకులు, బ్రెడ్లు నాణ్యత లేకుండా పది రోజులైనా స్టాకును అల్లే పెట్టి అమ్మడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అన్ని రకాల హెూటల్లో టీ షాప్‌లలో కూడా పరిశుభ్రం లేని వాతావరణంలో కరోనా వచ్చినప్పటినుండి పట్టించుకోవడం లేదన్నారు. భోజనం బిర్యాని ఇలాంటి హెూటల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతు, మసాలాలు ఎక్కువ వేసి వండి పెట్టడంతో ఆజీర్ణం ఏర్పడి జీర్ణకోశవ్యాధులతో ప్రజలు బాధపడటం జరుగుతుందని అలాంటి విక్రయ దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు వి.నాగార్జున రామకృష్ణ ఉపేంద్ర ప్రజాసంఘాల నాయకులు కె రాజు బాలస్వామివెంకటేశ్వర్లు పిఓడబ్ల్యూ నాయకురాలు ఎస్ చరీబి ఎస్ బి బి నాగరత్నమ్మలు పాల్గొన్నారు.

రైతులు 3జి విచారణకు హాజరుకండి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : జమ్మలమడుగు ఎన్. హెచ్ - 167 కే జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులందరు మంగళ వారం న తహసిల్దార్ వారి కార్యాలయము,నందు జరిగే 3 జి అవార్డ్ విచారణకు తప్పనిసరిగా హాజరు కావలెనని ఆర్.డి.ఓ తెలిపారు.సోమవారం తహసీల్దార్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.డి.ఓ మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాల వారిగా విస్తీర్ణము రేవనూరు ఎ 15.082 సెంట్లు, ఎం. ఉప్పలూరు ఎ 8.968 సెంట్లు,కాలుగోట్ల ఎ 27.669 సెంట్లు, జోలధరాసి ఎ 28.559 సెంట్లు, చింతకుంట్ల ఎ 20.66 సెంట్లు,కోవెలకుంట్ల ఎ 39.661 సెంట్లు పొట్టిపాడు ఎ 11.77 సెంట్లు, గుల్లదుర్తి ఎ 42.638 సెంట్లు మొత్తం విస్తీర్ణం ఎ 195.007 సెంట్ల భూమి సేకరించబడును.కావున భూసేకరణలో భూమిని కోల్పోవు రైతులందరు తమ పొలాలకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకములు, ఇండ్లు, స్థలాలకు సంబంధించిన డాక్యుమెంట్లు,ఈసి, బ్యాంకు ఆకౌంటు, ఆధార్ కార్డు, పాన్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు వెంట తెచ్చుకోవలేనని తెలిపారు.ఈ సమావేశంలో తహశీల్దార్ పుష్పకుమారి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్-1, 2 పోస్టు అభ్యర్థుల వయోపరిమితి పెంచాలి

ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు

విశాలాంధ్ర -నంద్యాల: గ్రూప్-1, 2 పోస్టు అభ్యర్థులకు వయోపరిమితి 44ఏళ్ళకు పెంచాలని, వివిధ ప్రభు త్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల పోస్టు లను తక్షణమే భర్తీ చేయాలని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు డిమాండ్ చేశారు.ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో డీఆర్వో పుల్లయ్యకు వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు రఫీ, పివైఎల్ ఆనంద్, డిఎస్ వై రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్, ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి తదితరులు మాట్లాడుతూ అనేక ఏళ్ల నుండి ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామన్న ప్రభుత్వ ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని, అయితే అభ్యర్థుల వయో పరిమితి మించిపోతున్నందున ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ లో వయోపరిమితుని 42 సంవత్సరాల నుండి 44 సంవత్సరాలకు పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

సీఆర్‌పీఎఫ్ జవాన్ మృతి

సుధాకర్ రెడ్డి బౌతిక కాయానికి నివాళులర్పించి

విశాలాంధ్ర- కోవెలకుంట్ల : మండల పరిధిలోని వెలగటూరు నివాసి.సీఆర్‌పీఎఫ్ జవాన్ సుధాకర్ రెడ్డి ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకెళితే సుధాకర్‌రెడ్డి చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుకుమా జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆదివారం కాపు కాసిన మావోయిస్టులు సుధాకర్ రెడ్డిపై కాల్పులు జరిపి చంపినట్లు తెలిపారు.అయితే సుధాకర్ రెడ్డి మృత దేహాన్ని సోమవారం తమ స్వగ్రామమైన వెలగటూరు కి తీసుకువచ్చారు.విషయం తెలుసుకున్న స్థానిక నాయకులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఆర్.డి.ఓ వెంకట్ రెడ్డి,తహసీల్దార్ పుష్ప కుమారి,సీఐ రామాంజులు, ఎస్సై వెంకటరెడ్డి, ప్రజా సంఘ నాయకుడు సుధాకర్, జిల్లా ది వ్యాంగుల అధ్యక్షుడు దేవరాజ్‌లు భౌతిక దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యలను పరామ ర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం సుధాకర్ రెడ్డి దేహాన్ని ప్రభుత్వ లాంఛనాలతో దహనసంస్కారం చేశారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చేంత వరకు కేంద్రాలు తెరవనివ్వం

కేంద్రం తాళాలు తొలగించేందుకు యత్నించిన రెవెన్యూ.. సచివాలయ సిబ్బంది అడ్డుకున్న అంగన్వాడీ కార్యకర్తలు...అండగా నిలిచిన రైతు సంఘం నాయకులు

రుద్రవరం:కేంద్రం తలుపులు తెరిచేందుకు యత్నిస్తున్న అధికారులు.. అడ్డుకుంటున్న అంగన్వాడీలు
ఆత్మకూరు :మద్దతుగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా

విశాలాంధ్ర -రుద్రవరం: అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు అంగన్వాడి కేంద్రాలకు వేసిన తాళాలను తెరవనివ్వమని అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు అన్నారు . సోమవారం మండల పరిధి లోని చిన్న కంబలూరు గ్రామంలోని అంగన్వాడి సెంటర్ తాళాలు పగలగొట్టుటకు వచ్చిన విఆర్ఓ, మరియు సచివాలయ సిబ్బందిని అంగన్వాడి కార్యకర్తలు పద్మావతి, షహీన్, మరియమ్మ, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి నాగలక్ష్మిలు అడ్డుకున్నారు. గత వారం రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచమని ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన, సమ్మె చేస్తున్న మమ్మల్ని పట్టించుకోని ముఖ్యమంత్రి దౌర్జన్యంగా తాళాలు పగల గొట్టించి సెంటర్లు తెరిచేటువంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు అన్నారు. ఉద్యోగులమైన మా మధ్య తగువు పెట్టి, విభజించి పాలించు అన్న పద్ధతిలో అంగన్వాడీలకు, సచివాలయ సిబ్బందికి మధ్య తగువు పెట్టే విధంగా తాళాలు పగల గొట్టమని పురమాయిస్తున్నారన్నారు. అధికారంలోకి రాకముందు పాదయాత్ర సందర్భంగా తమకి ఇచ్చిన హామీని నెరవేర్చి వేతనాలు పెంచమని కోరుతున్న మాపైన ఒత్తిడి తీసుకొస్తున్నారని, ఎన్ని నిర్బంధాలు ప్రయోగించిన తమ డిమాండ్స్ నెరవేరేవరకు సమ్మెను విరమించేది లేదని , అప్పటివరకు తమ సెంటరు తాళాలు తీయని ఇవ్వమని అడ్డుకొని వారి వద్దనున్న సుత్తెను లాక్కున్నారు. ఈ సందర్భంగా తలారులు ,సచివాలయ సిబ్బంది మరియు అంగన్వాడీల మధ్య తోపులాట జరగడంతో అంగన్వాడీలకు మద్దతుగా గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులు బాలింతలు మరియు సిఐటి యు నాయకులు, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు , ప్రజలు కలసి తాళాలు పగలగొట్టకుండా అడ్డుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అనుమతి మేరకే తాము తాళాలు పాలుగొట్టడానికి వచ్చామని చెబుతున్న అధికార యంత్రాంగం, తోటి ఉద్యోగులు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇబ్బందిపడి, చాలీచాలని జీతాలతో బతుకు లేదుస్తూ, గత్యంతరం లేక సమ్మె బాట పడితే వారికి అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కావున అధికారులు ఆలోచించాలని , ముఖ్యమంత్రి కూడా గర్భవతులు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం, విద్య, రక్షణ కల్పించడం కోసం ఆలస్యం చేయకుండా వాడి కార్మికుల నాయకత్వంతో చర్చలు జరిపి , వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, సమ్మెను విరమింపజేయాలని కోరారు. అలా చేయకుండాదౌర్జన్యంగా సమ్మె విచ్ఛిన్నం కోసం తాళాలు పగలగొట్టేటువంటి కార్యక్రమం చేయబడితే అంగన్వాడీలకు మద్దతుగా రైతులు,కూలీలు, కార్మికులు మద్దతుగా నిలబడి మరింత తీవ్రస్థాయికి ఉద్యమాన్ని తీసుకెళ్తారని అన్నా రు. మొండిగా పట్టుదలకు పోకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో వారితో చర్చించి వారి డిమాండ్స్ ను తీర్చాలని కోరారు.

22న అంగళ్ళ కొరకు బహిరంగ వేలం

విశాలాంధ్ర -గడివేముల: మండల కేంద్రమైన గడివేములలో వెలసియున్న శ్రీ మూలపెద్దమ్మ దేవరా దేవస్థానంలో ఈనెల 22న శుక్రవారం ఉ.11 గం.కు టెంకాయలు, పులు పూలదండలు అమ్ముకొనెడి హక్కు కొరకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలము నిర్వహిస్తున్నారని ఆలయ అధికారి మోహన్, ఆలయ చైర్మన్ చిన్నన్న తెలిపారు. ఒక సంవత్సర కాలంలో అమ్ముకునే హక్కును కల్పించడం కొరకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నామన్నారు.వేలంపాట షరతులు, ఈ వేలం హిందూ దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/87 మేరకు నిర్వహించబడుతుందన్నరు.

ప్రతీ పాటదారుడు రూ. 10,000లు డిపాజిట్ చెల్లించి వేలంపాట లో పాల్గొనవలెను. దేవస్థానమునకు పాత బకాయి ఉన్నవారు గాని, దేవస్థానముపై దావాలు వేసినవారు గాని పాటలో పాల్గొనరాదు.పాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుని డిపాజిట్టు తప్ప మిగితావారి డిపాజిట్టు తిరిగి వాపసు ఇవ్వబడును. హెచ్చు పాతదారుడు పాట మొత్తమును మునిగుత్తగా చెల్లించి రసీదు పొందవలెను. అట్లు చెల్లిందని యడల సదరు పాటను రద్దు పరచి డిపాజిట్టు మొత్తమును అపరాధము క్రింద జమ కట్టబడును. తిరిగి వేలం వేయబడును. హెచ్చు పాటదారుడు ఎప్పటికప్పుడు టెంకాయ పీచు, కవర్లు, పేపరు ప్లేట్లు, మొదలైన చెత్తను తొలగించి దేవాలయ అవరణము పరిశుభ్రముగా ఉంచవలెను.సదరు అంగళ్ళ కు నిర్ణయించిన స్థలములోనే అంగళ్లు పెట్టుకోవలెను. మరియొక చోట పెట్టుకొనరాదు. అట్లు పెట్టుకున్న యడల చట్ట రీత్యా చర్య తీసుకోబడును.వేలంపాట ను ఏ కారణం చేతనైనా దేవదాయ శాఖ కమీషనరు గారు వేలం రద్దు పరచినచో హెచ్చు పాటదారుడు చెల్లించిన మొత్తములకు ఎలాంటి వడ్డీ ఇవ్వకుండా సదరు పైకము వాపసు ఇవ్వబడును. ఏ కారణము చేతనైనా పాట ను వాయిదా వేయుటకు గాని, ఏ కారణము తెలుపకనే రద్దు చేయుటకు గానీ దేవస్థానము వారికి అధికారము కలదనీ ఆలయాధికారి మోహన్ మరియు ఆలయ చైర్మన్ చిన్నన్న తెలిపారు.

పొతులపాడులో ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర- జూపాడు బంగ్లా: కర్నూలు మైత్రాసన సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని పొతులపాడు గ్రామంలోని మత్స్యకారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు మైత్రాసన సేవా సంస్థ డైరెక్టర్ ఫాదర్ భాస్కర్ మాట్లాడుతూ మత్స్య సంపద అనేది చాలా లాభం చేకూర్చేది. ప్రపంచంలో మత్యసంపదను ఉత్పత్తి చేసే 10 దేశాలలో మన భారతదేశం ఒకటి. కావున పెట్టుబడి లేని ఈ మత్స్య సంపదను మనమందరం మధ్య దూరం పరుచుకొని మన జీవితాలలో గద్దదిద్దుకుంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే ప్రకారం మానవుడు ప్రతి ఒక్కరు ఏడాదికి సగటున 8 కేజీలచేపలను తింటున్నారు అని అంచనా దానిని 3 కేజీలకు పెంచాల అనేది ప్రభుత్వాల ఆలోచన భాగ్యమే ఫిష్ ఆంధ్ర కాబట్టి ప్రతి ఒక్కరు దీనిని గుర్తుంచుకొని మత్స్య సంపదను పెంచుతూ ప్రజలకు చేరు అయ్యేటట్లు చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్స్ సిస్టర్ తెరిసా, దానమయ్య ,గ్రామ ఫీల్ అసిస్టెంట్ శ్రీరాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రీయ వ్యవసాయంతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర - చాగలమర్రి : సేంద్రీయ వ్యవసాయంతో రైతులు అధిక నాణ్యమైన దిగు బడులు సాధించ వచ్చని బర్డ్స్ జిల్లా కో-ఆర్డినేటర్ బాస్కర్ తెలిపారు. సోమవారం మండలంలోని ముత్యాలపాడు, తోడేండ్లపల్లె, చక్ర వర్తులపల్లె, డి.వనిపెంట, కొత్తపల్లె గ్రామాల్లోని రైతులకు సేంద్రీయ వ్యవ సాయంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రసాయనిక ఎరువులు,పురుగు మందులను అధికంగా వాడటం వలన గాలి,నీరు,ఆహారం కలుషితం అయ్యే అవకాశం ఉందన్నారు.అంతేకాకుండా రైతులకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి దిగుబడి తగ్గి ఆర్థికంగా రైతులు నష్ట పోతున్నారన్నారు. సేంద్రీయ వ్యవసాయంతో రైతులు పంటలు పండిస్తే పెట్టుబడులు తక్కవతో పాటు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.కార్యక్రమం లో బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు దివాకర్,వెంకటేశ్వర్లు,కె.బాస్కర్,రాహుల్,రైతులు పాల్గొన్నారు.

విజయవాడకు బస్సు సర్వీసు ప్రారంభం

విశాలాంధ్ర-ప్యాపిలి : ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నూతనంగా ప్యాపిలి నుండి విజయవాడకు డోన్ డిపో మేనేజర్ శశిభూషణ్ ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి ఆదేశాల మేరకు పాపిలి నుంచి విజయవాడకు రాత్రి 7 గంటలకు బస్సు బయలుదేరుతుందని ఈ సర్వీసు ప్రతిరోజు ఉంటుందని, అంతేకాకుండా బస్సు టికెట్ రూ.720 లు ఉంటుందని ఆయన అన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీలోకి అంగన్వాడీలు చేరిక

విశాలాంధ్ర -బనగానపల్లె : సీఐటీయూ నుండి 20 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు జిల్లా ఏఐటీయూసీ ఆర్గనైజింగ్‌సెక్రటరీ శివ బాల కృష్ణ, ఏఐటీయూసీ అధ్యక్షన కార్యదర్శులురవి, సుబ్బయ్య, నంద్యాల జిల్లా ప్రజానాట్యమండలి కార్యదర్శి శివయ్య, సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు, మండల కార్యదర్శి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో చేరారు. ఈసందర్భంగా వారు ఏఐటీయూసీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఏఐటీయూసీలో చేరిన అంగన్వాడిలు, ఆయాలు జయలక్ష్మి,ఉమాదేవి, సులోచన, తులసమ్మ ,లక్ష్మీదేవి, దుర్గాదేవి, మద్దమ్మ, నాగలక్ష్మి, వహీదా, నాగమణి, తదితరులున్నారు. అంగన్వాడీ టీచర్ జయలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీలు సమస్యలు ప్రభుత్వం పరిష్కరించకపోతే ఎన్ని రోజులైనా పోరాటం చేయడానికి సిద్ధమని అలాగే ఏఐటీయూసీ విధానాలు నచ్చి సిఐటియు నుండి ఏఐటీయూసీ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

జగనే మా పెద్ద కొడుకు

విశాలాంధ్ర-అవుకు: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మా పెద్ద కొడుకని వృద్ధాప్య పింఛను లబ్దిదారులు కోడుమూరు రాములమ్మ అన్నారు. ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా వాలంటరీ బుగ్గ నాగార్జున 2019 నుండి 2023 వరకు జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల బుక్లెట్ను ఆమెకు అందించగా కవరు పేజీ పైన ఉన్న జగన్మోహన్ రెడ్డి ఫోటోను చూడగానే కోడుమూరు రాములమ్మ ఈయనే మా కొడుకని రెండు చేతులు జోడించి నమస్కరించింది. మాలాంటి పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని మనసారా కోరుకుంటున్నాను అని ఆమె తెలిపారు.

బన్నూరులో అభివృద్ధి పనులకు భూమి పూజ

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా: మండలంలోని 80 బన్నూరులో మండల పరిషత్ నిధులతో రూ.6 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి వైసీపీ నాయకులు ఎల్లారెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు ఎల్లా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర షాప్ చైర్మన్ నందికొట్కూరు నియోజవర్గ వైసీపీ ఇన్చార్జి బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో చెంచు కాలనీ మరియు రజక కాలనీ, శివాలయం కాలనీలలో ఎంపీపీ నిధులతో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ సాంబశివుడు, రాజేష్, అంజి, శ్రీను, సామేలు, బాలు, తెలుగు శ్రీను, లక్ష్మన్న, వడ్డెశంకర్, వెంకటేష్, మల్లె పోగు రాజు, మహేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 19, డిసెంబర్ 2023

నిరుద్యోగుల వయోపరిమితి పెంచాలి

విశాలాంధ్ర- కర్నూలు సిటీ : వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వలేదని, శాశ్వత నిరుద్యోగులుగా మారే ప్రమాదం ఉన్నందున నిరుద్యోగుల వయోపరిమితి 42 సంవత్సరాల నుంచి 44 సంవత్సరాల పెంచాలని విద్యార్థి యువజన సంఘాల నేతలు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జెసి నారపరెడ్డి మౌర్యకు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, పిడిఎస్ యు రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, జిల్లా కార్యదర్శి మహేంద్ర, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వీరేష్ ఏఐఎస్ఎ జిల్లా సహాయ కార్యదర్శి పవన్ లు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తున్న ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను తీవ్ర మోసం చేసిందని వారు మండి పడ్డారు.ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయసును ఎవరు అడగకముందే 62 సంవత్సరాలు పెంచిన వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగుల వయపరిమతి పెంచకపోవడం నిరుద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా అర్థమవుతుందని చెప్పారు. పోస్టులు భర్తీ చేసేంతవరకు నిరుద్యోగులకు నెలకు పదివేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య పిడిఎస్ యు జిల్లా నాయకులు ఆది, రమణ ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: అంగన్వాడీల ఆందోళన రోజు రోజుకు ఉధృతంగా మారుతోంది. తాము చేస్తున్న న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న అంగన్వాడీల సమ్మె సోమవారానికి 7వ వరోజుకు చేరుకుంది. కొనసాగుతున్న ఆందోళనలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా అంగన్వాడి సెంటర్లను సచివాలయాలకు అప్పగించడం పట్ల అంగన్వాడీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీలు ఎస్ టి బి సి కాలేజీ నుండి భారీ ప్రదర్శనగా మున్సిపల్ కార్పొరేషన్ చేరుకొని అక్కడ ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి గౌస్ దేశాయ్, ఎఐటియూసి నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐటియూసి అంగన్వాడీ రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ,సిఐటీయు శ్రామిక మహిళ రాష్ట్ర నాయకులు వి నిర్మల మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలో తమ న్యాయమైన డిమాండ్ల కోసం 17 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం తగదని చెప్పారు. అంగన్వాడీ లపై బెదిరింపు చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వివరిస్తే గతంలో చంద్రబాబు అంగన్వాడీల పట్ల వ్యవహరించిన తీరుకు పదేళ్ల వరకు అధికారానికి దూరమయ్యారని, ఈ విషయాన్ని వైయస్ జగన్ గుర్తు ఎరగాలని వారు ఇతవు పలికారు. జగన్ ప్రభుత్వం కూడా అంగన్వాడీ ల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. అంగన్వాడి సెంటర్లను సచివాలయం ఉద్యోగులకు అప్పగించరాదని పిల్లల తల్లిదండ్రులు పిల్లలు అనేక చోట్ల ఆందోళన చేస్తున్న ప్రభుత్వానికి ఎందుకు పట్టడం లేదని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం వ్యవహరిస్తే కార్పొరేషన్ కార్యాలయానికి తాళం వేయవలసి వస్తుందని వారు హెచ్చరించారు. అంగన్వాడి సెంటర్లను సచివాలయం అప్పగించరాదని మా న్యాయమైన కోరికలు తీర్చాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని ప్రభుత్వం అంగనవాడి లపై మొండివైఖరిని మానుకోవాలని తక్షణమే చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ మేనేజర్ రాముడు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిఐటియు నగర ఓల్డ్ సిటీ కార్యదర్శి యం విజయ రామాంజనేయులు, సిఐటియు నగర అధ్యక్షులు ఆర్ నరసింహులు, యస్ మహమ్మద్ రఫీ, కె సుధాకరప్ప, అంగన్వాడీ నాయకులు బాల దుర్గమ్మ, రుక్మిణీ,సునంద, సౌభాగ్య, వెంకటేశ్వరమ్మ, నాగమణి, మల్లేశ్వరి, ప్రవీణ, అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని గ్రామ సచివాలయం సిబ్బంది

కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ

విశాలాంధ్ర-పత్తికొండ: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసింది. గ్రామాలలో ప్రజలకు సేవలు మరింత దగ్గరగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పంచాయతీలో సచివాలయాలను ఏర్పాటుచేసి సిబ్బందిని నియమించారు. మండల పరిధిలోని హెూసూరు గ్రామములో రెండవ గ్రామ సచివాలయంలో సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ,వేలాపాలలేకుండా విధులకు హాజరవుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పనుల నిమిత్తం సచివాలయాలు దగ్గరికి వెళితే సిబ్బంది మాత్రం సమయానికి విధులకు హాజరు కాకపోవడం లేదని, సచివాలయాల ఉద్యోగులు విధులకు10 గంటలకు హాజరు కావలసి ఉండగా 11 గంటలు అయినా కూడా రావడంలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రెండవ సచివాలయంలో వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ఉద్యోగి సమయపాలన పాటించడం లేదని, ఇష్టారాజ్యంగా విధులకు హాజరవుతున్నారని తెలిపారు. పనుల నిమిత్తం సచివాలయాలకు వెళితే పడి కావులు కాయల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన పై అధికారులు పర్యవేక్షణ లోపం వలన సచివాలయ సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమయపాలన పాటించని సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

ఎమ్మిగనూరులో రైతులు భారీ ప్రదర్శన

ఆకట్టుకున్న, కరువు రక్కసీ భూతం, రైతు ఆత్మహత్య వేషాదారణ

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : ఏపీ రైతుసంఘం పదవ మహాసభ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణంలో రైతులు కదం తొక్కారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని పంచాయతీరాజ్ కార్యాలయం నుండి సోమప్పసర్కిల్, మార్కెట్ సెంటర్, తేరుబజారు, మున్సిపల్ కార్యాలయం మీదుగా సోమప్ప సర్కిల్ వరకు రైతులు కదం తొ క్కారు. 10వ జిల్లా మహాసభ సందర్భంగా ప్రదర్శనలో అగ్రబాగాన మహిళలు 10 రైతుసంఘం జెండాలను చేతబూనారు. ప్రదర్శనలో రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు పీ రామచంద్రయ్య, కేవీవీ ప్రసాద్, రైతుసంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు లక్ష్మీరెడ్డి, కె జగన్నాథం, సీపీఐ జిల్లా కార్యదర్శ బి గిడ్డయ్య, కౌలురైతుసంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచిలు ప్రదర్శనలో ముందు వరుసలో నిలువగా బారీ ఎత్తున రైతులు ప్రదర్శనలో పాల్గొన్నారు. దీంతో ఎమ్మిగనూరు పట్టణం అంతా ఎరుపు మయం అయింది. ప్రదర్శన సందర్భంగా రైతుసంఘం నేతలు ఏర్పాటు చేసి రైతు ఆత్మహత్య, కరువు రక్కసి భూతం వేషాదారణ ప్రజలను ఆకట్టుకుంది. ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన గేయాలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి.

రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని ఆపాల్సిందే- సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-డోన్: వెంకటనాయునివల్లి రైల్వే అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి ఆపాలని కర్నూల్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నాగేశ్వరరావు ను సోమవారం సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి బి. నారాయణ, సిపిఐ తిమ్మాపురం శాఖ కార్యదర్శి వి. సురేష్, తిమ్మాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ వంజమోహన్ కలిశారు. డోన్ మండలం15 గ్రామాల ప్రజలకు ఉపయోగపడే ప్రధాన రహదారి అయిన డోను, గోవర్ధనగిరి రోడ్డు వెంకట నాయునివల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైల్వే గేట్ నెంబర్ 164 /ఈ అండర్ ప్లస్ బ్రిడ్జిని ఆపాలని యధావిధిగా కొనసాగించాలని కోరారు. వారు మాట్లాడుతూ వేలాదిమందికి ప్రతిరోజు తిరిగే ప్రధాన రహదారిని ప్రజలందరూ వ్యతిరేకిస్తున్న రైల్వే శాఖ అధికారులు వెంకట నాయుని పల్లి గ్రామం ప్రజల సభ నిర్వహించకుండా సభ తీర్మానం జరిగినట్లు చెప్పి రైతులను ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా ఉండే బ్రిడ్జి నిర్మాణం ఆపాలని వారి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వారు హెచ్చరించారు.

నిరుపేద మహిళలకు చీరల పంపిణీ

కోడుమూరు: ఈనెల 21న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్రిస్మస్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నిరుపేదలైన మహిళలకు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ మద్దయ్య చీరలను పంపిణీ చేశారు. సోమవారం ఇ.తాంద్రపాడులోని టీబీసీ చర్చిలో క్రిస్టియన్ పేద మహిళలకు ఆయన చేతుల మీదుగా చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పుట్టిన రోజు పురస్కరించుకొని పేదలైన మహిళలు సంతోషంగా పండుగ జరుపుకోవాలని చీరల పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు.నిరుపేద మహిళా కుటుంబాల ఆర్థిక అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు వైయస్ జగన్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. పాస్టర్ యెహెూశువ గ్రామ సంఘ పెద్దలు,ప్రజలులు పాల్గొన్నారు.

హెచ్. కైరవాడి హంద్రీలో అక్రమ ఇసుక తవ్వకాలు

అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి
అధికారుల వైఫల్యంతో తవ్వకాలు
చర్యలు శూన్యమంటున్న రేఖగౌడ్

విశాలాంధ్ర-గోనెగండ్ల: అక్రమ ఇసుక తవ్వకాలు అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో యదేచ్చగా నిర్వహిస్తున్న అధికారులు నియంత్రించడంలో మాత్రం ఘోరంగా విఫలమై పోయారని జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ పేర్కొన్నారు, సోమవారం రోజు గొనెగండ్ల మండల పరిధిలోని హెచ్ కైరవాడి హంద్రీ పరివాహక ప్రాంతంలో అడ్డగోలుగా భూములను త్రవ్వి ఇసుక రవాణా చేస్తున్న ప్రాంతాన్ని సందర్శించారు, అనంతరం వారు మాట్లాడుతూ పేద వారికి ఇంటి నిర్మాణపు అవసరాలకు వేల రూపాయలు ఖర్చు పెట్టిన సమయానికి అందని ఇసుక అధికార పార్టీ నాయకులకు మాత్రం స్టాక్ పాయింట్లు పెట్టుకొనెంత దొరకడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు, అడ్డగోలుగా హంద్రీ పరిసర ప్రాంతలైన గంజహల్లి, హెచ్ కైరవాడి, అగ్రహారం, గ్రామాల్లో రాత్రి వేళల్లో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న చర్యలు తీసుకోవడంలో అధికారులు మాత్రం ఘోరంగా విఫలమై పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు, హంద్రీ ప్రాంతంలో ఇసుక రవాణా చేసేందుకు ప్రభుత్వ అనుమతి ప్రకారం రిచ్ ఏర్పాటు చేయలేదు కానీ అధికార పార్టీ నాయకులకు మాత్రం రిచ్ అడ్డాగా మారి పోయిందన్నారు, ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, అడ్డుకట్ట వేయకపోతే జనసేన పార్టీ అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గానిగ బాషా, కర్ణం రవి, ఎల్లప్ప, ఖాసిం సాహెబ్, మాలిక్, దూద్ పీర, నరసింహులు, భాస్కర్, మునిస్వామి, సుభాన్, వినోద్, మాబాష, మల్లి, వెంకటేష్, మునాఫ్, ఆదమ్, ఇబ్రహీం, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భూమి పూజ చేశారు.2.30 కోట్ల రూపాయలతో మురవణిలో 400 మీటర్ల సీసీ రోడ్డు, దొడ్డిమేకల గ్రామంలో 300 మీటర్లు సీసీ రోడ్డు పెద్దకడబూరు నుండి 4వ మైలు వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జానకమ్మ, దేవదానం, వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పురుషోత్తం రెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, నాయకులు గజేంద్రరెడ్డి, పూజారి ఈరన్న, విజయేంద్ర రెడ్డి, దొడ్డిమేకల సర్పంచ్ చంద్రశేఖర్, పరమేష్, గోవిందు, జయన్న, ముక్కరన్న, అర్లప్ప, ఎంపిడిఓ ప్రభాకర్, ఆర్ అండ్ బి డీఈ నాగరాజు, జేఈ విజయ్ నరేష్, ఆర్ ఐ మహేష్, ఏఈ లు మల్లయ్య, సాయి కుమార్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గద్దెరాళ్ల మారెమ్మ ట్రస్ట్ నోటిఫికేషన్ రద్దు చేయండి

విశాలాంధ్ర - దేవనకొండ: మండల పరిధిలోని గద్దెరాళ్లలో ప్రసిద్ధి గాంచిన మారెమ్మ అవ్వకి సంబంధించి ట్రస్ట్ ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ వారు నోటిఫికేషన్‌ను ఇచ్చారు. గ్రామ ప్రజలు, పూజారులకు,ఉత్సవ కమిటీకి, ఆయకట్టదారులకు ఏమాత్రం తెలియకుండా దేవదాయ శాఖ వారు ట్రస్ట్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయటం న్యాయం కాదని తెలిపారు ఈ ట్రస్ట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని తహసిల్దార్ నాయక్ గ్రామస్తులు అందరూ వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మధు భూషణ, చిన్న మద్దిలేటి, పూజారి సూరి, నాగేష్, మోకాసి కృష్ణ, మహాదేవప్ప, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

మాల మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-హెూలగుంద: మండలంలోని నేరానికి దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామికి సోమవారంపూజారి సుధాకర్ శాస్త్రి ప్రత్యేక పూజలు చేశారు. మార్గశిర శుద్ధషష్టి శ్రావణనక్షత్రం స్వామి వారు స్వయంగా ఉద్భవించిన దినం (జన్మదిన) సందర్భంగా స్వామివారికి పసుపు బండారార్చన పంచామృతాభిషేకం, మహామంగళ హారతితో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు గిరి మల్లయ్య స్వామి, మనోహర్ స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భూహక్కుల చట్టం రద్దు చేయాలంటూ రాస్తారోకో

విశాలాంధ్ర - పత్తికొండ : ప్రజల ఆస్తులకు భద్రత లేని ఆంధ్రప్రదేశ్ భూ హక్కుల చట్టం-27/2023ను తక్షణమే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కృష్ణయ్య, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నాలుగు స్తంభాల మండపం దగ్గర రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూ హక్కుల చట్టం అమలులోకి వస్తే ముందుగా నష్టపోయేది ప్రజలే అని గుర్తు చేశారు. పేదల భూములను అక్రమ రికార్డులతో ఆక్రమించేవారు, భూకబ్జాదారులు లాభపడతారన్నారు. ప్రజల ఆస్తులకు భద్రత లేని భూ హక్కుల చట్టాన్ని రద్దు చేసేంతవరకు న్యాయవాదులు చేసే ఉద్యమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. రంగస్వామి, న్యాయవాదులు మైరాముడు, చంద్రశేఖర్ నాయుడు, సత్యనారాయణ, మల్లికార్జున, దామోదరచారి, రఘుశేఖర్, రవికుమార్, హరికృష్ణ చారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కోసిగి: అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత వారం రోజుల నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రజా సంఘాలను కలుపుకుని ధర్నా చేస్తు అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగస్తులు డిమాండ్ చేశారు. సోమవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మంత్రాలయం ప్రాజెక్టు అధ్యక్షురాలుహెబ్సిబా రాణి, లూసమ్మ , సిఐటియు మండల కార్యదర్శి రాముడు, రైతు సంఘం మండల కార్యదర్శి వీరేష్ లు మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలని అనేక సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు పాదయాత్ర సందర్భంగా పక్క రాష్ట్రమైన తెలంగాణలో అంగన్వాడీలకు ఎంత జీతం ఇస్తారో ,వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ జీతం కంటే అదనంగా వెయ్యి ఎక్కువ ఇస్తానని వాగ్దానం చేసి అధికారంలో వచ్చి ఐదేళ్లు కావస్తున్న ఇప్పటికీ వేతనాలు పెంచలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలు ఇచ్చినా అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. అంగన్వాడి ఉద్యోగస్తులకు మద్దతుగా మండల టిడిపి అధ్యక్షులు జ్ఞానేశ్ అధ్యక్షతన టిడిపి నాయకులు వారికి మద్దతు తెలిపారు. గత కొద్దిరోజులుగా జగన్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడి ఉద్యోగస్తుల హక్కుల కోసం,కనీస వేతనం,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ, సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు టిడిపి ఆధ్వర్యంలోసంఘీభావం ప్రకటించారు. అంగన్వాడీ కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని,అదే విధంగా వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమేనన్నారు. అంగన్వాడి ఉద్యోగస్తులకు టిడిపి ప్రభుత్వంలో న్యాయం చేస్తామని , వారి డిమాండ్లను పరిష్కరించేందుకు రాష్ట్ర కమిటీతో మాట్లాడి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

పత్తికొండ: అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్. కృష్ణయ్య, తాలూకా కార్యదర్శి రంగన్న, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కాశీవిశ్వనాథ్, గోపాల్‌లు డిమాండ్ చేశారు.సోమవారం ఏఐ టీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు వేరువేరుగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, నాలుగు స్తంభాల మండపం దగ్గర మానవహారం నిర్వహించారు. ఏఐటీయూసీ, సిఐటియు అనుబంధం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకు రాళ్లు విజయలక్ష్మి, శోభ, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, సిఐటియు నాయకులు రంగారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వివిధ గ్రామాల అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర -కౌతాళం : రాష్ట్రంలోని పేద ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కౌతాళం లోని ఎస్సీ కాలనీలో "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పనితీరుపై విచారించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య , వైద్యంపై ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మ ఒడి ద్వారా రూ.15 వేల నగదును అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం పరిధిని పెంచుతూ రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయడం జరుగుతుందన్నారు.

స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరిస్తాం

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరిస్తామని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ పివి రామలింగేశ్వర్ చెప్పారు. సోమవారం స్థానిక నగరపాలక సమావేశ భవనంలో ఏర్పాటుచేసిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఛత్రి బాగ్ కు చెందిన మహేశ్వరీ టిడ్కోలో ఏదైనా ఒక గృహము కేటాయించాలని, ప్రభుత్వ నిర్ణీత రుసుముగా రూ.లక్ష చెల్లించిన, ఇంకా గృహం కేటాయించలేదని మునీర్, టిట్కో గృహం కేటాయించిన ఇంతవరకు తమకు ఇల్లు అప్పగించలేదని అబ్దుల్ లతీఫ్‌లు అదనపు కమిషనర్ కు అర్జీలు అందజేశారు. మరికొందరు రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని అదనపు కమిషనర్‌కు అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ రంగస్వామి, ఆర్.ఐ. సుహైల్, మేనేజర్ చిన్న రాముడు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు వాల్మీకులకు టికెట్ కేటాయించాలి

విశాలాంధ్ర - హెూలగుంద: ఆలూరు నియోజకవర్గం స్థానిక గెస్ట్ హౌస్‌లో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వాల్మీకి సంఘాల ఏపీ వాల్మీకి బోయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతినాయుడు మాట్లాడుతూ వాల్మీకిలకు అన్ని రాజకీయ పార్టీలు గుర్తించి ఎంపి ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 2024 ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు మన వాల్మీకి బోయలకు ఎక్కువ శాతం ఎంపీ ఎమ్మెల్యేటిక్కెట్లను ఇవ్వడం వల్ల గెలిచే అవకాశం ఎక్కువ ఉందన్నారు. లేని పక్షంలో మనదే జెండా, మనవే ఓట్లు,మనదే రాజ్యాధికారం అనే నినాదంతో మనమే 100 స్థానాల్లో మన వాల్మీకి సహెూదరులను పోటీ చేయడానికి అన్ని విధాలుగా సిద్ధంగా వున్నామని రాజకీయ పార్టీలకు సూచించారు.సమావేశంలో విఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు మొలగవల్లి, రామాంజనేయులు, టీడీపీ మీడియా అధికార ప్రతినిధి సురేంద్ర, వాల్మీకి బోయ సంఘం జిల్లా అధ్యక్షుడు వాల్మీకి అర్జున్, వాల్మీకి సీనియర్ నాయకులు, జనసేన ఛత్రపతి, పెద్దహెూతూరు ఎంపీటీసీ, వాల్మీకి రమేష్, హరికేరి అంజినయ్య, అంజి, బోయపాటి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

హలో రైతన్న.. ఛలో ఎమ్మిగనూరు

విశాలాంధ్ర-హెూలగుంద: జిల్లా 10వ ఏపీ రైతు సంఘం (ఏఐకెఎస్ జిల్లామహాసభలు సోమ, మంగళవారాలు ఎమ్మిగనూరు లో జరుగుతున్న సందర్భంగా సోమవారం సీపీఐ మండల కార్యదర్శి పెద్ద హేట మారప్ప ఆధ్వర్యంలో సీపీఐ కార్యకర్తలు నాయకులు రైతు సంఘం నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఏఐకేఎస్ జిల్లా మహాసభలకు మండల సీపీఐ, ఏఐకేఎస్ మండల సమితి నాయకులు మాట్లాడుతూ మహాసభలు రెండు రోజులు పాటు జరుగుతాయన్నారు. రైతు సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా రైతు వ్యతిరేక కార్యక్రమాలు నిరసిస్తూ ఉద్యమం చేపట్టాలంటే తీర్మానించడం జరుగుతుందని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 19, డిసెంబర్ 2023

టీడీపీ మ్యానిఫెస్టో ఓ బూటకం - ఆర్థిక మంత్రి బుగ్గన

విశాలాంధ్ర-బేతంచెర్ల : తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఓ భూటకమని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని ఆర్.ఎస్.రంగాపురంలోని రచ్చకట్ట దగ్గర తహసీల్దార్ వై.నరేంద్రనాథ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బుగ్గన నాగభూషణంరెడ్డి, సర్పంచ్ రాజు, ఎంపీటీసీ నాగ శేషుడుల ఆధ్వర్యంలో బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్థికమంత్రి మాట్లాడుతూ ఏ సంక్షేమ ఫథకం అమలుకి ష్యూరిటీగా నిలబడలేదు..ఏ అభివృద్ధి కార్యక్రమానికి గ్యారంటీ నిలబెట్టుకోలేదు..చంద్రబాబు భవిష్యత్ కే గ్యారంటీ లేదని వచ్చే ఎన్నికల్లో ప్రజల మద్దతు వైసీపీ ప్రభుత్వనికి ఉందని అధికారంలోకి తప్పక వస్తామని అన్నారు. గ్రామంలో 180 మందికి 350 ఎకరాల డీ పట్టా భూములకు,129 మందికి 200 ఎకరాల ఇనాం భూములకు సంపూర్ణ భుహక్కు పత్రాలను అందచేశమని, సగటున ఒక్కొక్కరికి 2 ఎకరాల చొప్పున అందచేశామని , స్వాతంత్ర్యం రాక ముందు నుంచి ఉన్న భూములకు సర్వహక్కులు కల్పించామని అన్నారు.బేతంచెర్ల, డోన్, ప్యాపిలిలో డోన్ టీడీపీ ఇంఛార్జి సుబ్బారెడ్డి సెంటున్నర ప్లాట్ పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని ,బేతంచెర్లలోనే 12 వేల మందికి సెంటున్నర ప్లాట్ ఇవ్వాలంటే 300 ఎకరాలు అవసరమన్నారు. ఎకరం రూ.50 లక్షలు చొప్పున వేసుకున్నా రూ.150 కోట్ల ఖర్చు భరించాలని టీడీపీ భరిస్తుందా ? సుబ్బారెడ్డి భరిస్తాడో ప్రజలు టీడీపీ నాయకులను నిలదీయాలన్నారు. టిడిపి గెలవమనే నమ్మకంతో గెలిస్తే ఇస్తామనే మెలిక పెట్టి ధర్మవరం సుబ్బారెడ్డి హామీలిస్తున్నారని నిజంగా ఇచ్చే దమ్ముంటే ప్లాట్లు వేసి ప్రజలకు ఇస్తామని చెప్పాలని అన్నారు. టీడీపీ నాయకులు ఆధార్ కార్డు వివరాలు,ఓటీపీ అడిగితే చెప్పవద్దని పథకాలు రద్దయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం పేద ప్రజలకు కులాలు, మతాలు, ప్రాంతాలు, వర్గాలనే తేడాలేకుండా ఆయా ప్రజలందరికీ సమానంగా సుపరిపాలన అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మున్సిపల్ ఛైర్మన్ చలం రెడ్డి, మండల వైసీపీ నాయకులు బాబుల్ రెడ్డి, శ్రీ మద్దిలేటి స్వామి ఆలయ ఛైర్మన్ రామచంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుంది

విశాలాంధ్ర-ఆదోని రూరల్: త్వరలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర,దేశ రాజకీయాల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొంది అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాబురావు ధీమా వ్యక్తం చేశారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కోట్టే గడ్డుకాలం దగ్గర పడిందన్నారు. మోడీ ప్రభుత్వానికి కీలుబొమ్మగా ఆంధ్ర రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి పార్టీలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కళ్ళు బల్లి మాటలు చెప్పి గద్దెక్కిన తర్వాత అధికార గర్వం పెరిగిందే తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. దేశంలో బిజెపి పార్టీ మత కల్లోలాలు సృష్టించే ఓట్లు దండుకోవడంలో నిమగ్నమైందని ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో నమ్మే ప్రసక్తి లేదని చెప్పుకొచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంలో ప్రత్యేక హెూదా ఇస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ భరోసా ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తక్షణమే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం సంపూర్ణమైన ప్రతిష్టమైన అభివృద్ధి కోసం ప్రత్యేక హెూదా కల్పించడమే బాధ్యతగా కర్తవ్యంగా నెరవేరుస్తామన్నారు. బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రంపై కపట ప్రేమ చూపించడమే అజెండాగా మలుచుకున్నారన్నారు. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా ప్రజలపై లక్షల కోట్ల భారాన్ని పెట్టిందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక సుదూర ప్రాంతాలకు వలసలు వెళుతున్న దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో ఏ మూలన అభివృద్ధి చెందిందో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే శాసనసభ ఎన్నికలకు ప్రజల వద్దకు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వెళ్తారని నిలదీశారు. రాష్ట్రంలో భూకబ్జాలు దందాలో దౌర్జన్యాలు దోచుకొని దాచుకోవడమే పని కట్టుకున్నారని వైసీపీ నాయకులపై,కార్యకర్తలపై నిప్పులు చేగిరారు. రాష్ట్రంలో ప్రస్తుత పాలనపై విసిగి చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం మన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడుతున్నట్లు తెలియజేశారు. ఆదోని నియోజకవర్గం లో ప్రస్తుతం ఉన్న భారీ వ్యతిరేకతపై ప్రజలు ఆగ్రహంతో విసిగి చెందుతున్నారని, కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారనే 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆదోని నియోజకవర్గం లో జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సైనికులుగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలు తెలుసుకునే దిశలో కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బోయ నీలకంతప్ప, పట్టణ కార్యనిర్వాక అధ్యక్షుడు దిలీప్ దోక,మైనార్టీ సంఘం జిల్లా జిల్లా కన్వీనర్ ఎం. ఎండి.నూర్,సాయినాథ్, లక్ష్మీనారాయణ,దేవిశెట్టి వీరేష్, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికాభివృద్ధికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర -కౌతాళం : రాష్ట్రంలోని పేద ప్రజలందరూ ఆర్థిక అభివృద్ధి చెందాలన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కౌతాళం లోని ఎస్సీ కాలనీలో 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పని తీరుపై విచారించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. చదువుకుంటున్న ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మఒడి ద్వారా రూ.15 వేల నగదును అందజేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం పరిధిని పెంచుతూ రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేయడం జరుగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ది పొందుతున్నారని ఎమ్మెల్యే వివరించారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలపై కాలనీ ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు ప్రహల్లాదాచారి,మండల ఉపాధ్యక్షులు బుజ్జిస్వామి, మాజీ మండల ఉపాధ్యక్షులు చౌదరి బసవ రాజు, సర్పంచ్ పాల్‌దినకర్, ఉపసర్పంచ్ సక్రితిక్కయ్య, మాజీ సర్పంచ్ అవతారం, నాయకులు దాట్ల సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, అబ్దుల్ సమాద్, ఉమాపతి,ఎంపీడీవో సుబ్బరాజు,అధికారులు పాల్గొన్నారు.

జిల్లా వైసీపీ యువజన జాయింట్ సెక్రటరీగా..

విశాలాంధ్ర-వెల్దుర్తి : వైసీపీ అధిష్టానం, పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా యువజన విభాగ సభ్యులను నియమించారు. అందులో భాగంగా సోమవారం ప్రకటించిన సభ్యుల జాబితాలో మండలం పరిధిలోని ఎస్.బోయినపల్లెకు చెందిన వైసీపీ యువ నాయకులు నర్సింగ్ అశోక్ కుమార్‌రెడ్డిని వైసీపీ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎంపికయ్యారు.

స్పందనలో పోటెత్తిన రీసర్వే అర్జీలు

విశాలాంధ్ర-కల్లూరు : కల్లూరు మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు రీ -సర్వే దరఖాస్తులు కోటెత్తినట్టు రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం డిప్యూటీ తాసిల్దార్ గిరి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. స్పందనకు మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు తమ భూములు రీ -సర్వేలో తక్కువ కొలతలు చూపారని, కొంతమంది భూమి లేదని ఈ సర్వేలు తెలుపుతున్నాయని మరి కొంతమంది రైతులు పట్టాలు ఉన్న సాగుల్లో లేని వారికి రిసర్వే భూములు ఉన్నాయని పత్రాలు ఇవ్వడం తదితర సమస్యలపై రైతులు స్పందనకు వచ్చి అర్జీలు అందజేశారు. స్పందించిన అధికారులు మాట్లాడుతూ రీసర్వేలో రైతులకు ఏదైనా న్యాయం జరగలేదని తెలిస్తే మళ్లీ ఆరైతు భూములను రిసర్వేలు చేసి వారికి పరిస్థితులపై తెలియజేయడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు రైతులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా స్పందనకు ఎన్నడు లేని విధంగా భూ సర్వే పై సమస్యలు అధిక శాతం రావడం చూస్తుంటే రి సర్వేలో కొన్ని లోట్లు పాట్లు చోటు చేసుకుంటున్నట్లు రైతులు వాపోతున్నారు.

శాంతినికేతన్‌లో కల్చరల్ ఫీస్ట్

విశాలాంధ్ర - నంద్యాల: స్థానిక సంజీవనగర్ లోని శ్రీ శాంతినికేతన్ పాఠశాల నందు సోమవారం నిర్వహించిన కల్చరల్ ఫీస్ట్ కార్యక్రమ సంబరాలు అంబరాన్నంటాయి. కార్యక్రమానికి శ్రీ శాంతినికేతన్ విద్యా సంస్థల ఛైర్మన్ సుధాకర్, కరస్పాండెంట్ రమ్యారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల వేషధారణలు, వంటకాలు వగైరా అందరినీ అబ్బురపరిచాయి. విద్యార్థుల వివిధ రాష్ట్రాల నృత్య ప్రదర్శనలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రాలు వేరైనా అందరం భారతీయులమనే భావన కలిగించే విధంగా విద్యార్థులు చక్కటి ప్రదర్శనలివ్వడం హర్షనీయమన్నారు. కుల, మత, జాతి,భాష ప్రాంతాలకు అతీతంగా తమ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించి కొనియాడారు. ప్రజలలో ఐకమత్య భావన కలిగించి, స్ఫూర్తిని పెంపొందించే మధురమైన అంశాలను విద్యార్థులు ప్రదర్శించారన్నారు.కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేదవాడికి ఆరోగ్యశ్రీని మరింత చేరువ చేయడమే లక్ష్యం

ఆరోగ్యశ్రీ కింద రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం

పేదలకు ఆరోగ్యశ్రీ ఒక వరం..జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విశాలాంధ్ర. బ్యూరో. కర్నూలు: పేదవాడికి ఆరోగ్యశ్రీని మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ క్రింద 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు.సోమవారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఇక నుండి.. డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడాన్ని, ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కల్పిస్తూ కొత్త ఫీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీని ప్రారంభించే కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద ఉన్న పరిమితిని రూ.25 లక్షల వరకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలోని 6,49,333 మంది ఆరోగ్య శ్రీ లబ్ధిదారులకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్సల సంఖ్య 942 నుండి 3257 పెంచడమే కాక, జిల్లాలో 45 ఉన్న వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ నెట్వర్క్ ఆసుపత్రులను 90 వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు పెంచి అందరికీ వైద్యం అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులు కొన్ని రావడం జరిగిందని ఇంకా పెండింగ్ లో ఉండేవి కూడా త్వరితగతిన వస్తాయని వచ్చిన వెంటనే స్థానిక శాసనసభ్యులు, ఆశా, ఏఎన్ఎం, మహిళ పోలీసు ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, ప్రతీ ఇంట్లో కనీసం ఒకరి ఫోన్‌లో ఆరోుగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ చేయించే విధంగా కృషి చేయాలన్నారు. యాప్ ద్వారా ఉచితంగా వైద్యం ఎలా చేయించుకోవాలి, ఎక్కడికి వెళ్లాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి, ఎవరిని అడగాలనే వివరాలని ఇందులో ఉంటాయన్నారు. ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులకు ఉన్న క్యూఆర్ కోడ్‌తో లాగిన్ అవ్వడం ద్వారా రోగి చేయించుకునే వ్యాధి నిర్ధారణ పరీక్షలు, తీసుకుంటున్న వైద్యం, చికిత్సలు, డాక్టర్ సిఫార్సులు, సమీపంలోని ఆసుపత్రులు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు.. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్ 2 కార్యక్రమాన్ని జనవరి 1, 2024 నుండి ప్రతి వారం మండలాలలో గ్రామ సచివాలయ పరిధిలో, పట్టణ ప్రాంతాలలో వార్డు పరిధిలో సురక్ష శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదవాడికి ఖరీదైన వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.. వైద్యం కోసం ఖర్చు రూ.1000 దాటితే ఆరోగ్యశ్రీ కిందకు వర్తిస్తుందని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.25 లక్షలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో పాటు ఆరోగ్యశ్రీ చికిత్సల సంఖ్యను పెంచడం జరిగిందని ఏ పేదవాడు వైద్యం కోసం అప్పుల ఊబిలో చిక్కుకోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఇటువంటి గొప్ప గొప్ప నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. అదే విధంగా కంటి వెలుగు పథకం ద్వారా అవ్వా తాతల జీవితాల్లో వెలుగు నింపుతున్నారన్నారు.కోడుమూరు శాసనసభ్యులు డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ పేదవారికి వైద్య సేవలను ఇంకా మెరుగ్గా అందించాలనే ధృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ లో వైద్య ఖర్చులకు అయ్యే పరిమితిని రూ.25లక్షలకు పెంచి పేదలకు ఆరోగ్య శ్రీ సేవలను చేరువ చేయడం జరిగిందన్నారు. పేదలకు కేవలం చికిత్సలు అందజేయడమే కాక అందుకు అవసరమైన మందులు కూడా ఉచితంగా అందజేయడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. దీని ద్వారా పేద ప్రజలు వైద్యం కోసం డబ్బులు ఇతరుల నుంచి తీసుకొని అప్పుల పాలు అయ్యే ఆస్కారం ఉండదన్నారు.తదనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేశారు.కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్, డిఎంహెచ్ఓ డా.రామగిడ్డయ్య, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 83 ఫిర్యాదులు

విశాలాంధ్ర - కర్నూలు జిల్లా పరిషత్తు : జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు కర్నూలు, కోత్తపేటలోని కర్నూలు టు టౌన్ పోలీసుస్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ గారి క్యాంపు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి.సర్కార్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమానికి మొత్తం 83 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ... నా యొక్క బ్యాంకు ఖాతాలో నా పిల్లల చదువుకోసం ఉంచుకున్న రూ. 60 వేలల్లో రూ. 20 వేలు గుర్తు తెలియని వ్యక్తులు తీసుకున్నారని కర్నూలు మండలం, జి. శింగవరం గ్రామానికి చెందిన లక్ష్మీదేవి ఫిర్యాదు చేశారు. కుమారులు అన్నపెట్టకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూలు, ఎస్. నాగప్ప వీధికి చెందిన నాగ గోపాల్ ఫిర్యాదు చేశారు. కర్నూలులోని ఎమ్ ఆర్ బి ట్రెడ్ సెంటర్ లో వినయకుమార్ అనే వ్యక్తి జాబ్ యార్డు ఆఫీసు పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకోని మోసాలు చేస్తున్నాడని నాకు ఇవ్వవలసిన రూ.10 వేలు ఇవ్వడం లేదని ఆళ్ళగడ్డ కు చెందిన మాబు సుభాన్ ఫిర్యాదు చేశారు. ఆస్తి కోసం సంతకాలను పోర్జరి చేసి కోడలు సుగుణమ్మ మోసం చేసి ఇబ్బందులకు గురి చేస్తుందనిఎమ్మిగనూరు , ఎర్రకోట గ్రామానికి చెందిన సుంకమ్మ ఫిర్యాదు చేశారు.నాకు చెందిన 47 .5 సెంట్ల పొలాన్ని మా మామ పెద్ద లింగయ్య కొడుకు శేఖరయ్య అక్రమంగా ఆక్రమించుకుని రామదాసు అనే వక్తి కి అమ్మి మోసం చేశాడని, పోలానికి రానివ్వకుండా, దౌర్జన్యం చేస్తున్నారని కోడుమూరు , అనుగోండ గ్రామానికి చెందిన కె. శివమ్మ ఫిర్యాదు చేశారు. నాకు ఇద్దరు ఆడపిల్లలు, మొదటి భార్య కుమారుడు ఆస్తి ఇవ్వకుండా ఇంటి నుండి బయటకు గెంటెసి మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కల్లూరు మండలం కు చెందిన రూతమ్మ ఫిర్యాదు చేశారు.స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్బంగా కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ హామీ ఇచ్చారు.స్పందన కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, సిఐలు పాల్గొన్నారు.

ఆర్బీకే సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర -వెల్దుర్తి : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మెరుగైన సేవలు అందించడానికి రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు రైతు భరోసా కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే శ్రీదేవి సూచించారు. మండల పరిధిలోని పుల్లగుమ్మి లో రూ.23.94లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ నాగార్జునరెడ్డి, జడ్‌పీటీసీ సుంకన్న, గ్రామ వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పంచాయితీరాజ్ అధికారులు, డాక్టర్లు, వెటర్నరీ డాక్టర్ స్వాతిసచివాలయ సిబ్బంది, మండల సర్పంచ్లు, వైకాపా నాయకులు,కార్యకర్తలు, పుల్లగుమ్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గంజిహళ్లిలో భూ సర్వే పై కలెక్టర్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల పరిధిలోని గంజిహళ్లిలో భూ సర్వే జరుగుతుంది ఈ భూ సర్వే అవకతవకలు జరుగుతున్నాయ అని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ సంఘం నాయకులు నాగరాజు, సురేంద్ర, ధనుంజయ లు సోమవారం సంద్పన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సృజన కు భూ సర్వే పై ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజిహళ్లి గ్రామంలో భూ సర్వేలో ఒకరి భూమి మరొకరికి ఎక్కింది.అన్ లైన్ అడంగల్ లో వారి పేర్లు ను తొలగించాలంటే వీ ఆర్ వో లు డబ్బులు డిమాండ్ చేస్తున్నారు.డబ్బులు ఇచ్చిన వారెకే అన్ లైన్ లో పేర్లను ఎక్కిస్తున్నారు. అలాగే గ్రామ సేవకులును ముందు పెట్టి వీఆర్వో లు డబ్బులు వసూలు చేయిస్తున్నారు కావునా ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోనెగండ్ల మండలం పై చొరవ చూపాలని కోరారు.

విద్యుత్తు కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర -ఆత్మకూర్ రూరల్ : దగ్గుబాటి పురందేశ్వరమ్మ, జిల్లా బీజేపీ అధ్యక్షురాలు డా. బైరెడ్డి శబరిల ఆదేశాల మేరకు స్థానిక విద్యుత్తు కార్యాలయం ఎదుట జాతీయ మైనార్టీ కార్యవర్గ సభ్యురాలు షబానా విద్యుత్తు చార్జీలు తగ్గించాలని కోరుతూ సోమవారం ధర్నా చేపట్టారు. ధర్నాకు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు చిన్నసుంకన్న, అరవింద రెడ్డిలు హాజరయ్యారు. మితిమీరిన చార్జీలతో ప్రజలను ఇబ్బంది పెడుతుందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రూ.250 లు బిల్లు వచ్చేన్నారు.వైసీపీ ప్రభుత్వం 8సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచింది అన్నారు. విద్యుత్ ఏడీఈకి వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు శేషన్న తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయాన్ని ఎవరు ఆపలేరు..!

విశాలాంధ్ర - చిప్పగిరి: 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఎవరు ఆపలేరని చిప్పగిరి ఎంపీటీసీ సభ్యులు ఎల్లంకి రజిని అన్నారు. సోమవారం మండల కేంద్రమైన చిప్పగిరి లోనే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రజల కొరకు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు చిప్పగిరిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీపై గ్రామ ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల సమస్యలు పట్టించు కోకుండా ప్రతిపక్షాలపై నిందలు వేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరన్నారు. కార్యక్రమంలో నాయకులు అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండంగ ఉంటాం

విశాలాంధ్ర- హెూలగుంద : మండల కేంద్రమైన హెూలగుంద లో సోమవారం గ్రామ సచివాలయం కన్వీనర్ ఎం పజిల్ రెహమాన్ గుండెపోటుతో మృతి చెందారు. మృతుని కుటుంబానికి అండగ ఉంటామని వైసీపీ యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు. ఫజల్ రెహమాన్ మృత దేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పజిల్ రెహమాన్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. తన తండ్రి గుమ్మనూరు జయరాం ఎన్నికల్లో నిలిచినప్పుడు గెలుపు కోసం ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈశ్వర్ వెంట ఎంపీటీసీ మల్లికార్జున, వైసీపీ మండల కన్వీనర్ షఫీ ఉల్లా, వైసీపీ సీనియర్ నాయకులు ఈసా, కుమారస్వామి తదితరులున్నారు.

దాతల సహకారంతో బోరు ఏర్పాటు

విశాలాంధ్ర - కోడుమూరు : స్థానిక పెద్దబోయగేరి రైతులు,ప్రజలు గత కొంత కాలంగా ఎదుర్కొంటున్న నీటి సమస్యను ఆదివారం గ్రామ సర్పంచ్ భాగ్య రత్న దృష్టికి తీసుకెళ్ళారు. నీటి సమస్యపై స్పందించిన సర్పంచ్ గ్రామ పంచాయతీలోనిధులు లేనందున సమస్య గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.దీంతో పెద్దలు సీనియర్ నాయకులు హేమద్రిరెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదనరెడ్డి, మాజీ సర్పంచ్ కెఈ రాంబాబులు సహకారంతో బోరు వేయించేందుకు దాతలుగా ముందుకొచ్చారు.ఈ మేరకు సోమవారం సాయంత్రం పెద్దబోయగేరిలో సర్పంచ్ భాగ్యరత్న, ఆంధ్రయ్య దంపతులు బోరుకు పూజ కార్యక్రమం చేసి బోర్ డ్రిల్ కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా భాగ్యరత్న మాట్లాడుతూ పెద్దబోయగేరి రైతులు నీటి సమస్య ఉందని తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. వారంతాసమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరగా, గ్రామ పంచాయతీలో నిధులు లేని కారణంగా గ్రామ పెద్దల దృష్టికి తీసుకెళ్ళినట్లు చెప్పారు.వారు ముందుకొచ్చి బోర్ వేయడానికి సహకారం అందించారని పేర్కొన్నారు.బోర్ వేసేందుకు సహకారం అందించిన దాతలు హేమాద్రిరెడ్డి,కేయి రాంబాబు, మధుసూదనరెడ్డి లకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.బోర్ వేసి సమస్య పరిష్కారానికి కృషి చేసినందుకు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

షేక్షావలిరెడ్డిని వరించిన అత్యుత్తమ స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు



విశాలాంధ్ర - నంద్యాల : హైదరాబాద్ లోని హైటెక్ ఎగ్జిబిషన్ సెంటర్ లో బ్రెయిన్ ఫీడ్ సంస్థ వారు ఈ.టీ. టెక్ ఎక్స్ అవార్డు స్టేట్ నందు టాప్ 5 స్కూల్స్ లో శ్రీ గురురాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు బెస్ట్ స్కూల్ ఎక్సలెంట్ అవార్డును డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి అందుకున్నారు. అకాడమిక్ కరికులంలో భాగంగా టెక్నికల్ లర్నింగ్, మోస్ట్ ఇన్నోవేటివ్ మెథడ్స్, ఆల్రౌండ్ డెవలప్మెంట్ వంటి అంశాలలో ఆధునిక నూతన తత్వాన్ని ఉపయోగిస్తూ బోధన చేస్తున్న సందర్భంగా డైరెక్టర్ గారు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయ బృందం అభినందన సభను ఏర్పాటు చేసి అవార్డు గ్రహీత డైరెక్టర్ గారిని ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో కోఆర్డి నేటర్స్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

శివానుగ్రహం పొందండి

విశాలాంధ్ర - డోన్ రూరల్: శివ భక్తులు శివానుగ్రహం పొందాలని పాత బుగ్గ ఆలయ ధర్మకర్త బైసాని రాజు అన్నారు.ధనుర్మాసం సందర్భంగా సోమవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సోమవారం శివునికి ఎంతో ప్రీతిపాత్రమైనదని కావున శివ భక్తులు ఆ పరమశివుని భక్తితో కొలిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయి తెలిపారు. అనంతరం ఆలయ పురోహితులు ప్రకాష్ శర్మ, రాజేష్ అనిల్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే అన్నదాన కార్యక్రమంలో ప్రతి శివ భక్తుడు బాగస్వాములు కావాలని కోరారు.

వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య బృందం

విశాలాంధ్ర-బనగానపల్లె: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పరిధి రూ.25 లక్షలు పెంచుతూ నిర్వహించిన లైవ్ కార్యక్రమం ఏర్పాటు చేశారు.అందులో భాగంగా మండల వైద్య బృందం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శివశంకరుడు, పల్లె ఏరియా వైద్యశాల డా.ఓ లలిత, ఎంపీహెచ్ఈఓ ఎన్ .వెంకటేశ్వర్లు ఎంఎల్‌పి హెచ్‌లు, ఏఎన్ఎంలు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.